విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

10న స్పందన

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోని గోదావరి సమావేశ మందిరంలో ఈ నెల10న సోమవారం ఉదయం గం.10 నుంచి 'స్పందన' కార్యక్రమం యధావిధిగా నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని డివిజనల్, మండల, మున్సిపల్ కార్యాలయాలల్లోను 'స్పందన' కార్యక్రమం ఉంటుందన్నారు. ఫిర్యాదుదారులు తప్పనిసరిగా కోవిడ్ నిబంధనలు పాటిస్తూ మాస్కు తప్పనిసరిగా ధరించి భౌతిక దూరం పాటించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పదో తరగతి పరీక్ష కేంద్రాల తనిఖీ

విశాలాంధ్ర - పాలకోడేరు : పదోతరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రశాంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం పాలకోడేరు, మోగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుతుగున్న పదో తరగతి పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టరు ఆకస్మిక తనిఖీలు చేసి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

ఈ తనిఖీలో పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించి పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో సురక్షిత త్రాగునీరును విద్యార్థిని, విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. సిసి కెమెరాలను పనితీరును, తది తర మౌళిక సదుపాయాలను జిల్లా కలెక్టరు స్వయంగా పరిశీలించారు.విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ను పరీక్షా సమయం వరకూ ఒకరిని అందుబాటులో ఉంచుకోవాలని ఆమె సూచించారు. కలెక్టరు వెంట పాఠశాల జిల్లా విద్యా శాఖ అధికారి ఆర్. వెంకట రమణ, తహశీల్దారు షేక్. హుస్సేన్, యంపిడివో యంయస్ గంగాధరరావు, చీఫ్ సూపరింటెండెంటు, పరీక్షల పరిశీలకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఔషధ నియంత్రణ అధికారులు తనిఖీలు నిర్వహించాలి

విశాలాంధ్ర-ఆకివీడు: కేంద్ర ప్రభుత్వం అత్యవసర మందుల ధరల్ని తగ్గిస్తూ చర్యలు తీసుకుందని ఔషధ నియంత్రణ, విజిలెన్స్ అధికారులు తక్షణం తనిఖీలు నిర్వహించాలని వినియోగదారుల సంఘం సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొబ్బిలి బంగారయ్య విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 840 అత్యవసర మందుల జాబితాలో 651 మందులకు 7 శాతం ధరలను కేంద్ర ప్రభుత్వం తగ్గించిందని చెప్పారు. మందుల షాపుల యజమానులు మాత్రం పాత ధరలకే మందుల్ని విక్రయిస్తూ వినియోగదారులను దోచుకుంటున్నారని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు.

భక్తులతో బీచ్ కిటకిట

విశాలాంధ్ర- మొగల్తూరు: పేరుపాలెం బీచ్ లో శనివారం మేరీమాత భక్తులతో కిటకిట లాడింది. క్రైస్తవ ఆర్.సి.యం భక్తులు 40 దినాల దీక్ష ముగింపు సందర్భంగా గుడ్ ఫ్రైడే రాత్రి నుండి పేరుపాలెం లో వేంచేసియున్న సాగర తార వేలాంగణి మాత సన్నిధిలోదీక్ష విరమించదానికి వేలాది భక్తులు తరలివచ్చారు. దీక్ష విరమించి తలనీలాలు సమర్పించి సముద్ర స్నానం ఆచరించారు. వచ్చిన యాత్రికులకు ఏ విధమైన ఆటంకాలు జరగకుండా నర్సాపురం,మొగల్తూరు పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

విశాలాంధ్ర-ఉంగుటూరు : ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం నాచు గుంట జాతీయ రహదారి వద్ద శని వారం మధ్యాహ్నం వాటర్ ట్యాంక్ ను ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో పలువురు గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రావులపాలెం నుండి ఏలూరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు జాతీయ రహదారి నాచుగుంట వద్ద డివైడర్‌లో ఉన్న మొక్కలకు నీరు పోస్తున్న వాటర్ ట్యాంక్ ను బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో పదిమందికి పైగా గాయాలు అయినట్లు తెలిసింది. వారందరిని అంబులెన్స్‌లో తాడేపల్లిగూడెం ప్రాంత ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరిని మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. ఆర్టీసీ బస్సు ముందు భాగం తునా తునకలైంది. చేబ్రోలు పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించి అన్ని వివరాలు సేకరిస్తున్నారు.

ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా గొయ్యి

విశాలాంధ్ర - లింగపాలెం : ధర్మాజీగూడెంలోని శివాలయం సమీపంలోని ప్రధాన రహదారి మలుపులో పడిన గొయ్యి ప్రమాదకరంగా ఉంది. తరచూ ఈ ప్రాంతంలో గొయ్యి పడుతున్నా తాత్కాలిక మరమ్మతు చేసి చేతులు దులుపుకుంటున్నారు. ఈ ప్రాంతంలో రాత్రి, పగలు తేడా లేకుండా వాహన చోదకులు ఈ గొయ్యిలో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ ప్రాంతంలో డ్రైన్ సదుపాయం లేక నివాసాలలో వినియోగించుకుంటున్న నీరు రోడ్డుపైకి రావటంతో తరచూ ఇక్కడ గొయ్యి పడుతోంది. ఈ ప్రాంతంలో డ్రైంన్ నిర్మించి ప్రజలు వినియోగించే నీటిని దీనిలోకి మళ్ళించే పనిని యుద్ధ ప్రాతిపదికన చేయాల్సి ఉంది. గొయ్యి పడుతున్న ఈ మలుపులో సిమెంటు రహదారిని 100 మీటర్ల మేర నిర్మిస్తే రహదారి బాగవుతుందని ప్రజలు అంటున్నారు.

ఇరువురు మైనర్ బాలికలపై అత్యాచారం

విశాలాంధ్ర -భీమవరం: భీమవరం వన్ టౌన్ పరిధి మెంటే వారి తోటకు చెందిన ఇరువురు మైనర్ బాలికలపై సామూహిక అత్యాచారం జరిగినట్లు శుక్రవారం సాయంత్రం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కేసు నమోదైంది. వివరాల్లోకి వెళితే మెంటేవారి తోట రైల్వే ట్రాక్ పక్కన 4, 3 సంవత్సరాల వయసు కలిగిన ఇద్దరు అక్కచెల్లెళ్ళు ఆడుకుంటుండగా విజయ్ కుమార్, చైతన్య, షేక్ జుబేదర్, అనే ముగ్గురు యువకులు అత్యాచారం చేశారని, కూలి పని నిమిత్తం వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లికి చెప్పడంతో శుక్రవారం సాయంత్రం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సీఐ అడబాల శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సవరణ

M/s.శ్రీవెన్ ఇన్ఫోకామ్ లిమిటెడ్ కి సంబంధించి ఈ వార్తాపత్రికలో 07-04-2023 తేదీన ప్రచురించబడిన షెడ్యూలు-I ఫారం-A బహిరంగ ప్రకటనలో దయచేసి పేరా 7ని క్రింది విధముగా చదువుకోగలరు. 7) దివాలా పరిష్కార తీర్మానం ప్రాసెస్‌కు సుమారుగా ముగింపు తేది: ముందుగా ప్రచురించిన తేదీకి బదులుగా 27.9.2023. చెప్పబడిన నోటీసులోని ఇతర అన్ని విషయాలలో ఎటువంటి మార్పులు లేవు.

సం/- కృష్ణమోహన్ గోళ్ళమూడి
మధ్యంతర దివాలా పరిష్కార నిపుణులు
M/s.శ్రీవెన్ ఇన్ఫోకామ్ లిమిటెడ్

తేది: 09-04-2023 Mob: 9573622744

పటిష్టంగా పది పరీక్షలు

జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర -అత్తిలి : పదవతరగతి పరీక్షా కేంద్రాలలో ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని పర్యవేక్షించాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి అధికారులు ఆదేశించారు. శనివారం అత్తిలి మండలం ఆరవిల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని రాష్ట్ర యస్ యస్ సి పరీక్షల ప్రత్యేక పరిశీలకులు కె. రవీంద్రనాథ్ రెడ్డి తో కలసి జిల్లా కలెక్టరు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల నిర్వహణలో ఎటువంటి పొరపాట్లు దొర్లకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సెంటర్ లో ఎంత మంది పరీక్షకు హాజరు అవ్వాలి, ఈ రోజు ఎంత మంది హాజరు అయ్యారని అధికారులను జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. సిసి టీవీల ద్వారా పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టరు, రాష్ట్ర పరిశీలకులు స్వయంగా పరిశీలించారు. వేసవి దృష్ట్యా పరీక్షా కేంద్రంలో ప్రతి రూమ్ వద్ద రక్షిత మంచినీటిని, తది తర మౌళిక సదుపాయాలను ఆమె స్వయంగా పరిశీలించారు.పరీక్షా కేంద్రానికి వచ్చే విద్యార్థిని ,విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండే విధంగాను చూసుకోవాల న్నారు.విద్యార్థిని విద్యార్థులకు రవాణా సౌకర్యం నిమిత్తం ఆర్ టి సి బస్ లు వచ్చాయా అని జిల్లా కలెక్టరు ఆరా తీశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె పరిశీలించి అత్యవసర మందులు, ఓ ఆర్ యస్ ప్యాకెట్లును జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి పరిశీలించారు. జిల్లా కలెక్టరు వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్ .వెంకటరమణ, పరీక్షల నిర్వహణ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, తది తరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను నూరు శాతం నెరవేర్చాం

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన అన్ని హామీలను నూరు శాతం నెరవేర్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే అని వైసీపీ పట్టణ అధ్యక్షులు, 13 వ వార్డు కౌన్సిలర్ పి.పి.ఎన్.చంద్ర రావు అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం రెండో రోజులో భాగంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో విజయవంతంగా జరుగుతున్నట్లు చంద్ర రావు తెలిపారు. ఇళ్లకు వెళ్లిన ప్రతి సచివాలయం కన్వీనర్,గృహ సారథులు,వైసీపీ నాయకులకు ప్రజలు ఘనంగా ఆహ్వానం పలికి తాము అడిగిన ప్రతీ ప్రశ్నకు సంతోషంతో సమాధానం చెబుతున్నారన్నారు. ఈ సందర్భంగా స్థానిక 13 వ వార్డులోని 5వ సచివాలయం పరిధిలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి గుడి వీధిలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందుతున్నాయా లేదా అని స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకున్నట్లు చంద్ర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు గూడపాటి రాధాకృష్ణ, బిక్కు మహాత్మా, రాజుబోయిన శ్రీను, ఆశీర్వాదం, నాగబాబు, చింతా రాంబాబు, గృహ సారథులు శ్యామల, మనీషా, శ్రావణి, సాయి, రెహ్మాన్, కీర్తి, జగన్నాథరావు, ఉషారాణి, నాగేంద్ర వరప్రసాద్, మానికల సత్యనారాయణ, రవి,వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

సరదాగా... దర్జాగా

- విధులు నిర్వర్తించకపోతే మాకేంటి
- ఎలా ఉన్నా అడిగేదెవరు
- లింగపాలెం మండలంలో ఓ కార్యాలయ ఉద్యోగుల పనితీరు

విశాలాంధ్ర - లింగపాలెం : సరదాగా.. దర్జాగా కాలక్షేపం చేస్తూ.. విధులు నిర్వర్తించకపోతే తమను అడిగేదెవరంటూ సీట్లకే పరిమితమవు తున్నారని లింగపాలెం మండలంలోని ఒక శాఖ కార్యాలయంలోని ఉద్యోగుల తీరును ప్రజలు విమర్శిస్తున్నారు. పట్టున్న నాయకుడు వచ్చినప్పుడు, పై అధికారులు వచ్చినప్పుడు వారిని ప్రసన్నం చేసుకుని ఈ ఉద్యోగులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజల నుంచి వినిపిస్తున్న విమర్శలు. ఈ ఉద్యోగులు ఎప్పుడు వస్తారో తెలియదు.. వచ్చినా ఎక్కడుంటారో తెలియదని కార్యాలయానికి వచ్చిన ప్రజలు అంటున్నారు. గ్రామ సచివాలయాలు ఏర్పడ్డాక ఈ కార్యాల యంలో పెద్దగా పనులు లేవు. ఉద్యోగాన్ని బాధ్యతగా నిర్వర్తించాలి. కాని అలా చేయటంలేదనే విమర్శలు ఉన్నాయి. వీరిపై అధికారి ఉన్నా పేరుకే అన్నట్టుగా ఉంది. ఇక ఈ ఉద్యోగుల్లో కొన్ని సందర్భాలలో వివాదాలు వస్తుంటాయి. అప్పుడు వీరి అరుపులు, కేకలు విని ఏం జరుగుతుందంటూ చూసేందుకు ఇతరులు వస్తుంటారు. ఇప్పుడు వీరి అరుపులు పట్టించుకోవట్లేదు. వీరికి ఇది మామూలేగా అని చూసిన వారు, వింటున్న వారు అంటున్న మాటలు. ఎంతో బాధ్యతగా ఉండాల్సిన కార్యాలయంలో ఇదేం పరిస్థితంటూ కార్యాలయానికి పనుల కోసం వస్తున్న వారు అవాక్కవుతున్నారు. ఈ కార్యాలయంలో వీరికి పనులు లేనప్పుడు మరో చోటికి పంపవచ్చు కదా అని ప్రజలు అంటు న్నారు. ఈ కార్యాలయపు పని తీరు మారకపోతే ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోతారని పలువురు అంటున్నారు. ఇక్కడ పనిచేసే ఉద్యోగులు తాము నిర్వహించే విధుల కంటే రాజకీయాలు.. ఇతర వ్యాపకాలపై ఆసక్తి చూపుతూ చర్చించుకోవటం విడ్డూరంగా ఉందని ఇతర శాఖల ఉద్యోగులు సైతం ముక్కుపై వేలేసుకుంటున్నారు.

తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు కవి ప్రసాద్‌కు ఆహ్వానం

విశాలాంధ్ర-తణుకు: ఈ నెల 9,10 తేదీలలో తిరుపతి లో జరగబోవు ప్రపంచ తెలుగు సాహితి బ్రహ్మోత్సవాలకు తణుకు పట్టణ కవి వి. ఎస్. వి ప్రసాద్‌కు ఆహ్వానం అందింది. ఈ మేరకు ఒక ప్రకటనలో కవి ప్రసాద్ ఆనందం వ్యక్తం చేశారు. ఐ. ఎస్. ఐ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్, సాంస్కృతిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించబడు ఈ సాహితీ బ్రహ్మోత్సవాలకు అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తి మండ ప్రతాప్, ప్రోగ్రాం కన్వీనర్ గుత్తా హరి సర్వోత్తమ నాయుడు, ప్రోగ్రాం ఆర్గనైజర్ కొల్లి రామావతి తదితరులు తమను ఆహ్వానించారని తెలిపారు. ఈ విషయం తెలుకుకొన్న పట్టణ ప్రముఖులు కవి ప్రసాద్ ను అభినందించారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన AXIS BANK LTD., విజయవాడ బ్రాంచ్ వారి సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి మోటుపల్లి వెంకట సూర్యకళ గారు ది.29-03-2023న సెటిల్‌మెంట్ దస్తావేజు నెం.1145/2023 యస్.ఆర్.ఓ. ఆకివీడు ద్వారా మోటుపల్లి రామ వరప్రసాద్‌గారి వద్ద నుండి సెటిల్‌మెంటు దస్తావేజును పొందియున్నారు. అట్టి ఆస్తికి చెందిన లింకు దస్తావేజు అయిన సెటిల్‌మెంట్ దస్తావేజు నెం.165/1984 యస్.ఆర్.ఓ. ఉండి గల డాక్యుమెంటు పోయినదని దొరకలేదని తెలిపి నాక్లయింటు ఋణము కొరకు సంప్రదించి యున్నందున అట్టి ఆస్తిపై నా క్లయింటు ఋణంమంజూరు చేయబోవుచున్నారు. కావున ఎవరికైనా పోయిన దస్తావేజుపై గాని, షెడ్యూలు ఆస్తిపై గాని, మంజూరుచేయు ఋణంపై గాని ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు వగైరాలు వున్నచో 15 రోజుల లోపు వ్రాతపూర్వకంగా ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయ వలెనని గడువు లోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్పేచీలనిగా భావించి లోను మంజూరు చేయబడునని మరియు గడువు అనంతరము వచ్చు ఆక్షేపణలు వగైరాలు నాక్లయింటు హక్కులను బైండుచేయజాలవు.

షెడ్యూలు:పశ్చిమగోదావరి డి॥, ఆకివీడు సబ్.డి॥,&(మం), మాదివాడ గ్రామం తాలూకు, మాదివాడ గ్రామం రీ సర్వే నెం. 248/1, పాత సమీప డోర్.నెం.12-117, ప్రస్తుత డోర్.నెం. 12- 115/ఎ, అసిస్మెంట్ నెం.3847 చ.గ.169లు స్థలము అందలి గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్ గల ఆర్.సి.సి. బిల్డింగ్‌కు హద్దులు. **తూర్పు:** పంచాయితీ సిమెంట్ రోడ్డు, అ.50-6లు, **దక్షిణం:** రాజవీధి అనే పంచాయితీ సిమెంటు రోడ్డు, అ.27-6, **పడమర:** నా తాలూకు జనగా మోటుపల్లి రామ వరప్రసాద్ గారి ఆర్.సి.సి. బిల్డింగ్ కొంతవరకు, రవ్వా వీర వెంకట సత్యనారాయణ గారి ఆర్.సి.సి. డాబా కొంత వరకు అ.50-6లు, **ఉత్తరం:**బందారు వెంకటేశ్వరరావుగారి కుమారులు తాలూకు ఆర్.సి.సి. బిల్డింగు, అ.32-9లు.

K.N.M. KISHORE, Advocate
3/2 Brundavan Gardens, Guntur. Cell :98485 70106.

పార్టీ సాహిత్యం బహూకరణ

విశాలాంధ్ర -కుక్కునూరు: సీపీఐ నిబంధన, నియమావళికి సంబంధించిన సుమారు 400 పుస్తకాలను ఏలూరు జిల్లా కౌన్సిల్ సమావేశంలో సిపిఐ కుక్కునూరు మండల సహాయ కార్యదర్శి కొన్నె లక్ష్మయ్య జిల్లా పార్టీకి శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కేంద్ర కమిటీ సభ్యురాలు అక్కినేని వనజ, సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎం.డి.మునీర్, పుప్పాల కన్నబాబు, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలకు 10 మంది గైర్హాజరు

విశాలాంధ్ర - కలిదిండి: 10 వ తరగతి పరీక్షలకు 10 మంది విద్యార్థులు గైర్ హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి కే. నరేష్ కుమార్ తెలిపారు. మండలంలో 5 సెంటర్లలో టెన్త్ ఇంగ్లీష్ పరీక్షకు 10 మంది విద్యార్థులు హాజరు కాలేదన్నారు. అరుతెగలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3 విద్యార్థులు, కోరుకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక్కరు, కలిదిండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏ పరీక్ష కేంద్రంలో 4 విద్యార్థులు, బి పరీక్ష కేంద్రంలో ఒకరు, భాస్కరరావు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక విద్యార్థి పరీక్షకు హాజరు కాలేదన్నారు. మొత్తం 885 మంది విద్యార్థులకు 875 మంది పరీక్షకు హాజరయ్యారని ఆయన తెలిపారు.

శ్మశానంలో కుళాయి ఏర్పాటు

విశాలాంధ్ర-జీలుగుమిల్లి: జీలుగుమిల్లి ఎస్ సి కాలనీలో ఉన్న స్మశానంలో మంచినీటి పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని జీలుగుమిల్లి సర్పంచ్ సిరి జగదాంబ ఉపసర్పంచ్ బొంతు రవితేజ తెలిపారు. శనివారం స్మశానంలో పైప్ లైన్ తోపాటు విద్యుత్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయడం జరిగింది. స్థానికంగా ఉన్న హాస్టల్ నుండి మురుగునీరు రావడంతో తూరలు ఏర్పాటు చేసి చెరువులోకి ఆ మురుగు నీరును మళ్లించడం జరుగుతుందన్నారు. గ్రామం నుండి స్మశానానికి వెళ్లే రహదారి గోతులుగా ఉండటంతో జెసిబి సహాయంతో దానిని సదును చేయడం జరిగిందన్నారు. అంబేద్కర్ యూత్ సభ్యులు, గ్రామస్తులు, పంచాయతీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద బొంతు వెంకటేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ కొప్పుల సత్యనారాయణ, అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ తలారి సతీష్, వైస్ ప్రెసిడెంట్ దేవా లక్ష్మణరావు, గ్రామస్తులు పొనుగుమాటి సాయి పాల్గొన్నారు.

సినీ హీరో అల్లు అర్జున్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-పాలకొల్లు: పూలపల్లి వృద్ధాశ్రమంలో అల్లు అర్జున్ పుట్టినరోజు వేడుకలు తులా రామలింగేశ్వర రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ వేడుకకు ముఖ్య అతిథిగా పట్టణ ఎస్ఐ ముత్యాలరావు హాజరయ్యారు. కేక్ కట్ చేసారు. పట్టణంలో 20వ వార్డుకు చెందిన విద్యార్థి ఎస్.జస్వంత్ కు రూ. 2వేలు స్కాలర్షిప్‌ను అందించారు. వృద్దులకు పళ్ళు పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో అల్లు అర్జున్ అభిమానులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కామవరపుకోట: వై కాలనీలో ఉండే కొప్పుశెట్టి సత్యవతికి చెందిన తాటాకిల్లు శుక్రవారం రాత్రి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ సంఘటనలో ఇంట్లో ఉన్న బీరువాలు, ఫ్రిజ్ లు, వంట సామాగ్రి, గ్యాస్ బండ, దుస్తులు మొత్తం వస్తువులన్నీ దగ్ధం అయ్యాయి.విషయం తెలిసిన స్థానిక సొసైటీ చైర్ పర్సన్ సాయి కనకరాజు రూ. 5వేలు ఆర్థిక సహాయంతో పాటు, 25 కేజీల బియ్యం, గ్యాస్ పొయ్యి, గ్యాస్ బండ అందజేశారు. కామవరపుకోట సోషల్ వర్కర్స్ టీం తరపున తక్షణ సహాయం కింద బియ్యం, కూరగాయలు,సరుకులు, చీరలు, దుప్పట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మహమ్మద్ కన్నా, పోలిమెట్ల ప్రశాంత్, గంటా భాస్కరరావు, కొవ్వూరు భాగ్యరాజ్, గరగా నరసింహారావు, సుబ్బు, సోషల్ వర్కర్స్ వీరమల్ల మధు, షేక్ ఇబ్రహీం, నిజపరపు దుర్గాప్రసాద్, ముసునూరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పంజా వెంకన్న సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-వీరవాసరం: మండలంలోని చింతలకోటిగరువు గ్రామ సర్పంచ్ గా పనిచేసిన పంజా వెంకన్న ఈ గ్రామ ప్రజల అభిమానంతో పాటుగా, చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజల అభిమానాన్ని కూడా చూరగొన్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. చింతలకోటిగరువు సెంటర్లో వైసిపి నాయకులు ఏర్పాటు చేసిన దివంగత పంజా వెంకన్న విగ్రహాన్ని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంజా వెంకన్న రెండుసార్లు సర్పంచ్‌గా, ఒకసారి ఎంపీటీసీగా ప్రజలకు సేవలు అందించారని, రాజకీయాల్లో నీతికి, నిజాయితీకి నిలువటద్దంగా ఆయన పార్టీకి అందించిన సేవలు మరువలేనివని, ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పంజా వెంకన్న సతీమణి వరలక్ష్మి, కుటుంబ సభ్యులతో పాటుగా గ్రామ సర్పంచ్ దాసరి మహాలక్ష్మి మాణిక్యరావు, ఏఎంసి చైర్మన్ కోటిపల్లి బాబు, గూడూరి ఓంకార్, పోలిశెట్టి దాసు, మానుకొండ ప్రదీప్, గొలగాని సత్యనారాయణ, చికిలే మంగతాయారు, నాగరాజు శ్రీనివాసరాజు, కాకిలేటి బాసు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, BUDDARAJU VEERA VENKATA SATYA GOPALA KRISHNAM RAJU, (New Name), S/o TIMMARAJU, Previously Called BUDDARAJU VEERA VENKATA SATYA GOPALA KRISHNAM (Old Name), Resident of D.No. 7-145, Venkataraju Nagar, Opp: H.D.F.C. Bank, Chinamiram Village, Bhimavaram Mandal, W.G. Dist, A.P-534204 Now Changed my Name from BUDDARAJU VEERA VENKATA SATYA GOPALA KRISHNAM (Old Name) to BUDDARAJU VEERA VENKATA SATYA GOPALA KRISHNAM RAJU, (New Name). Today onwards Use my New Name for all further Transactions.

మంచికి మారుపేరు యర్ర నారాయణస్వామి

విశాలాంధ్ర - నిడమర్రు: రాజకీయ ఉద్దండుడు, మంచికి మారుపేరు యర్ర నారాయణస్వామి అని, ఆయన రాజకీయ జీవితంలో ఎంతో పేరు ప్రఖ్యాతులు సాధించిన వ్యక్తి అని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు(వాసుబాబు) అన్నారు. శనివారం నారాయణస్వామి స్వగృహం అయిన ఉండి మండలం ఉప్పులూరు గ్రామంలో సంతాప సభలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యర్ర జీవిత కాలంలో అనేక కీలక పదవులు చేపట్టారని మాజీ రాజ్యసభ సభ్యులుగా, మాజీ మంత్రిగా, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్‌గా యర్రా పనిచేశారని ఆయన కొనియాడారు. అనంతరం నారాయణ స్వామి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.

మంచి భవిష్యత్తుకు జగనన్నకు మద్దతు ఇవ్వాలి

విశాలాంధ్ర - ముదినేపల్లి : రాష్ట్ర మంచి భవిష్యత్తుకు జగనన్నకు అందరూ మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు కోరారు. మండలంలోని బొమ్మినంపాడు, గురజ గ్రామాల్లో మా భవిష్యత్తు నువ్వే జగనన్న - మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ఆకాంక్షల మేరకు పాలన చేస్తున్న సిఎం జగన్‌కు అందరూ మద్దతుగా ఉండాలని కోరారు. గ్రామంలోని ఇంటింటికీ జగనన్న కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, వైస్ ఎంపిపి రాచూరి రాధాసుకన్య, నాయకులు కరేటి గోవిందరాజులు, యర్రా శ్రీను, రాచూరి కుమార్, రజిని , దాసరి చిరంజీవి , నేతల మరియరాజు , సచివాలయ కన్వీనర్లు , గృహసారధులు , వలంటీర్లు పాల్గొన్నారు .

నిరుద్యోగ యువత నైపుణ్యం అలవర్చుకావాలి

విశాలాంధ్ర- భీమవరం టౌన్ : ప్రతి నిరుద్యోగ యువత ఏ విధమైన నైపుణ్యం అలవర్చుకోవాలో, ఎలా అభి వృద్ధి చేసుకోవాలో తెలిపే విధంగా, బిల్డింగ్ రియాలిటీ అండ్ ఇన్ పుట్వాలిటీ స్కిల్ అనే అంశంపై పుస్తకం రచించి శనివారం తన స్వగృహంలో డా. షేక్ సులేమాన్ విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ తనకున్న 32 సంవత్సరాల అనుభవంలో, 16 సంవత్సరాల నర్సాపురంలో వైఎన్ఎమ్ కళాశాలలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అధ్యాపకునిగా, మరో పదహారు సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వంలో మినిస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్లో చేసిన అనుభవంతో ఈ పుస్తకం రచించానన్నారు. ప్రస్తుతం డిగ్రీతో పాటు నైపుణ్యం లేకపోతే ఉద్యోగం సంపాదించడం కష్టమే అన్నారు. కార్యక్రమంలో వర్దనపు ప్రసాద్ (ఆర్కె) బి.వెంకటేశ్వరరావు, బి.గోపి, ఎం. చినబాబు ఉన్నారు.

బైర్రాజు ఫౌండేషన్ సేవలు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం కాశిపాడు గ్రామంలో బైర్రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మార్చి నెల 27వ తేదీ నుండి ఈ నెల 8వ తేదీ వరకు బేసిక్ కంప్యూటర్ కోర్స్ ముగింపు సందర్భంగా శిక్షణ పొందిన 70 మందికి ధృవపత్రాలు శనివారం అంద చేశారు.బైర్రాజు ఫౌండేషన్ గ్రామ వికాస సమితి కన్వీనర్ జంపన సూర్యనారాయణ రాజు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ సేవలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ చరణ్ తేజ, కో ఆర్డినేటర్ దుర్గ ప్రసాద్, ఫౌండేషన్ సభ్యులు పి.అజయ్ కుమార్ రాజు,గ్రామ సర్పంచ్ కోట నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ గాదిరాజు బాలు,చిన్నం సిల్వెస్ట్ రాజు, తేర్లి కృష్ణ రావు,పద్మారావు, కేశవ మూర్తి,సత్తిపండు, ఆరోగ్య సహాయకుడు నామాల రాజు తదితరులు పాల్గొన్నారు.

చర్చి కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోండి

- క్రైస్తవ సంఘాల నాయకుల డిమాండ్

విశాలాంధ్ర-ఉండి: నిర్మాణంలో ఉన్న ప్రార్థన మందిరాన్ని(చర్చి) అక్రమంగా కూల్చి వేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని క్రైస్తవ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి ఉండి మండలం చెరుకువాడలో నిర్మాణంలో ఉన్న ప్రార్థన మందిరాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి కేశిరెడ్డి గోపాలకృష్ణ ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు జెసిబి సహాయంతో కూల్చివేశారు. శనివారం క్రైస్తవ సంఘాల నాయకులు ఉండి సబ్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద ఉన్న పార్క్ వద్దనుండి మెయిన్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి సెంటర్లో రాస్తారోకో, మానవహారం చేసి చర్చి కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటే నినాదాలు చేశా రు. క్రైస్తవుల పై జరుగుతున్న దాడులను ఖండించారు. ఈ సందర్భంగా ఎఫ్ ఎఫ్ ఐ సి జాతీయ అధ్యక్షులు పీటర్ పుట్ట, రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ఇస్మాయిల్, ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ నాయకులు మత్తే రాజ్ కుమార్ మాట్లాడుతూ చెరుకువాడ నూతి గట్టు ప్రాంతంలో 13 సంవత్సరాలుగా తాటాకు ఇంట్లో ఉన్న ప్రార్థనా మందిరం స్థానంలో గత రెండు సంవత్సరాల క్రితం చర్చి ఫాస్టర్ హేమ కుమార్ నూతనంగా ప్రార్థన మందిరం నిర్మాణానికి పూనుకున్నారు. స్థానికుల అవరోధాలను ఎదుర్కొని ఇటీవల క్రైస్తవ సంఘాల నాయకుల మద్దతుతో బిల్డింగ్ నిర్మాణం పనులు వేగవంతం చేయగా శుక్రవారం రాత్రి అధికారులు ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కూల్చివేయడం అత్యంత దారుణం అని విమర్శించారు. ఈ సంఘటనకు బాధ్యులైన భీమవరం రెవెన్యూ డివిజనల్ అధికారి దాసిరాజు, ఆకివీడు రూరల్ సిఐ గీతా రామకృష్ణ లను విధుల నుండి సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో, సిఐ పై చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ పి ప్రశాంతి కు ఫిర్యాదు చేయడానికి ఉండి మెయిన్ సెంటర్ నుండి భీమవరం కలెక్టర్ కార్యాలయానికి , జిల్లా ఎస్పీ కార్యాలయానికి భారీ ఎత్తున ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ స్టాన్లీ థామస్, వెల్ఫేర్ ప్రెసిడెంట్ ఐజాక్ పాల్, ఉండి పాస్టర్స్ ప్రెసిడెంట్ డేవిడ్ రాజ్, జోసెఫ్ రాజు, కాళ్ల ప్రెసిడెంటు సుందర రావు, పురుషోత్తం, జిల్లా సెక్రెటరీ చిరంజీవి ,సువార్త రాజు, దళిత నాయకులు క్రైస్తవ విశ్వాసులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని చర్చి కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ నినాదాలు చేశారు.

పేకాట స్థావరంపై దాడి : ఆరుగురి అరెస్టు

విశాలాంధ్ర-టి నరసాపురం: పేకాట స్థావరంపై దాడి చేసి ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ కె. సతీష్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అప్పలరాజు గూడెం గ్రామ శివార్లలో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో తన సిబ్బందితో శనివారం దాడి చేసి పేకాట ఆడుతున్న 6గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 8,900 రూపాయల నగదును స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించండి

విశాలాంధ్ర-ఉంగుటూరు: వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉంగుటూరు మండల వైసీపీ కన్వీనర్ మరడ వెంకట మంగారావు అన్నారు. ఉంగుటూరు మండలం నారాయణపురంలో శనివారం గృహ సారధు రాలు బందారు సురేఖ నాగరాజు అధ్యక్షతన గృహ సారధులకు వలంటరీలకు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బందారు నాగరాజు, గ్రామ వైసీపీ అధ్యక్షులు పైడి అరుణ్ కుమార్, వార్డు సభ్యులు గంగాధర్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇళ్లు, స్థలాల సమస్య పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - గణపవరం: పేద నిరుపేదల ఇళ్లు, స్థలాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని బిజెపి రాష్ట్ర కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి (తపన చౌదరి) అన్నారు. గణపవరం మండలం కాశిపాడు గ్రామంలో వెంకన్న చెఱువు, రాజారావు చెఱువు గట్టు స్థలాల బాధిత కుటుంబాలను కలసి, సమస్యలు అడిగి తెలుసుకుని చెరువు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా చౌదరి మాట్లాడుతూ కాశిపాడు గ్రామంలో 1996లో అప్పటి ప్రభుత్వం గ్రామపంచాయతీ తీర్మానాలతో తహసిల్దార్ 164 మందికి పట్టాలు ఇచ్చారని, ప్రస్తుతం 70 మంది ఇళ్లు నిర్మించుకుని కాపురాలు ఉంటున్నారని తెలిపారు. ఒకరు వ్యక్తిగత కక్షతో హైకోర్టు లో పిటిషన్ వేశారని దానికి బిజెపి తరఫున కోయ్యల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో హైకోర్టు నుండి స్టేట్ ఆర్డర్ తెచ్చారని పేదలకు న్యాయం జరిగేలా చూస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సంద్యాల రామలింగరాజు, ఉంగుటూరు నియోజకవర్గం ఇన్ చార్జి ఇంటి ఉదయ్ భాస్కర్(చంటి) కోయ్యల వెంకటేశ్వరావు, ప్రముఖ న్యాయవాది గొల్లపూడి శ్యామ్ ముఖర్జీ , తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మా నమ్మకం భవిష్యత్తు

విశాలాంధ్ర-కుక్కునూరు: జగనన్నే జనం భవిష్యత్తు నమ్మకం అని ఇంటింటికీ వెళ్లి చాటి చెప్పాలని వైసీపీ కుక్కునూరు మండల అధ్యక్షులు కుచ్చర్లపాటి నర సింహరాజు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కుక్కునూరులో శనివారం జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. దీనికి మండల పరిధిలోని సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు హాజరయ్యారు. వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 7 నుంచి 21వ తేదీ వరకు 15 రోజులపాటు సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వం పనితీరుపై ప్రజల అభిప్రాయాన్ని సేకరించాలని చెప్పారు టిడిపి జనసేన నేరుగా పోటీ చేసినా, విడివిడిగా పోటీ చేసినా అంతిమ విజయం వైకాపాదేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ సభలో సచివాలయం కన్వీనర్లు అయితా కోటేశ్వరరావు, వేల్పుల రవి,మీరాబీ, వైసిపి నాయకులు రావు వినోద్, మాదిరాజు వెంకన్న బాబు, కుచ్చర్లపాటి కృష్ణంరాజు, మల్లెల చంటి నాయుడు, జక్కం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బస్వావరప్పాడులో గడపగడపకు వైఎస్సార్

విశాలాంధ్ర-ముసునూరు: నవరత్నాల పేరుతో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందరి మన్ననలను పొందుతున్న వ్యక్తి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని నూజివీడు నియోజక వర్గ శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని లోపూడి గ్రామ పంచాయతీ శివారు బస్వావరప్పాడులో గడపగడపకు వైఎస్సార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీసి, అందరికి అందేలా చర్యలు తీసుకుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పరికూటి ప్రతాప్,వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయన, గ్రామ వైసీపీ నాయకులు బి.నరసింహారావు, మండల పార్టీ అధ్యక్షులు మూల్పురి నాగవల్లేశ్వరరావు, సర్పంచ్ పేరం కృష్ణ, సర్పంచ్‌లు రంగు ధనలక్ష్మిగాంధీ ,రాజబోయిన శ్రీదేవిశ్రీనివాసరావు, చలసాని దామెదరరావు, ఇన్‌చార్జి ఎంపిడిఓ బసవరాజు అచ్యుత సత్యనారాయణ, తహశీల్దార్ దాసరి సుధ, పంచాయతీరాజ్ ఏఈ టి.వి.నరసింహారావు,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

నారాయణమూర్తికి సన్మానం

విశాలాంధ్ర-ఉంగుటూరు: భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు సామాజిక వారోత్సవాలలో భాగంగా సామాజిక సేవ చేసిన లయన్స్ వెంపరాల నారాయణమూర్తిని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శరణాల మాలతీ రాణి శనివారం చేబ్రోలు లో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అడప శోభారాణి , బిజెపి కార్యకర్తలు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రన్ ఫర్ జీసస్ బైక్ ర్యాలీ

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పురస్కరించుకుని గాడ్స్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు, రనఫర్ జీసస్ ర్యాలీ జిల్లా కోఆర్డినేటర్ మరపట్ల ప్రసన్నకుమార్ అధ్యక్షతన పట్టణంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో భాగంగా శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీని సీనియర్ పాస్టర్ జి.జె. ప్రభాకర్ జెండా ఊపి ప్రారంభించారు. కడకట్ల, యాగర్లపల్లి, పోలీస్ ఐలాండ్, శేషమహల్ సెంటర్, తాలూకాఫీస్ సెంటర్, ఆర్.టి.సి. బస్టాండ్, హౌసింగ్ బోర్డు మీదుగా కడకట్ల వరకు కొనసాగింది. ప్రతీ సెంటర్లో దైవజనులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కొరకు, కోవిడ్ నియంత్రణ కొరకు,ప్రజల ఆరోగ్యం, దేశాన్ని రక్షణ కవచంలా నిరంతరం కావలి కాస్తున్న సైనికులు, వైదులు, పోలీసులు, ఉద్యోగులు కొరకు ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మరపట్ల ప్రసన్న కుమార్ మాట్లాడుతూ తోటి వారిని ప్రేమతో ఆదరించాలని సూచించారు. దైవజనులు, సంఘ సభ్యులు ఐక్యతతో కలిసి ముందుకు సాగాలన్నారు. కుల, మతాలకు అతీతంగా దేవుని ప్రేమకు లోబడి ఆర్థికంగా, వైద్య పరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న అనాథ, పేద వృద్ధులకు మానవతా దృక్పథంతో ప్రతీ ఒక్కరూ సహాయం చేయాలన్నారు. ర్యాలీలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఎజ్రా, బ్రదర్. పవన్, శ్రీ శారాభాయ్, రంజిత్, క్రాంతి, కిషోర్, రక్షణానందం, సుధాకర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నిర్విరామంగా పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-తణుకు: టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లో టిడిపి నాయకులు కంటిపూడి రాంబాబు మనవడి పుట్టినరోజు సందర్భంగా శనివారం అన్న క్యాంటీన్లో 176వ రోజు టిడిపి తణుకు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో కంటిపూడి రాంబాబు, ఓమ్మి రాంబాబు, షేక్ సురా సాహెబ్, వి.ప్రసాద్, గుణ్ణం నారాయణరావు, యలమర్తి శ్రీనివాసరావు, బీమనాధం సుబ్బారావు, వల్లూరి గంగయ్య, కాట్రగడ్డ రాజబాబు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లీషు పరీక్షకు ఐదుగురు గైర్హాజరు

విశాలాంధ్ర-టి నరసాపురం : మండలంలో 10వ తరగతి ఇంగ్లీషు పరీక్షకు ఐదుగురు విద్యార్థులు గైర్హాజరు అయినట్టు మండల విద్యాశాఖాధికారి టి.రామమూర్తి శనివారం తెలిపారు. మండలంలో మొత్తం 3 పరీక్షా కేంద్రాల్లో 526 విద్యార్థులకు గాను 521మంది విద్యార్థులు ఇంగ్లీషు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. బొర్రంపాలెం-277, టి నరసాపురం-170, అప్పలరాజుగూడెం-79 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా బొర్రంపాలెంలో ముగ్గురు, టి నరసాపురం లో ఇద్దరు పరీక్షకు హాజరు కాలేదని ఆయన తెలిపారు.

జనసేన పార్టీలో చేరికలు

విశాలాంధ్ర-తణుకు: స్థానిక సజ్జాపురం 28వ వార్డులో జనసేన పార్టీలో 50 మంది చేరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తణుకు పట్టణం అధ్యక్షులు కొమ్మిరెడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన తణుకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు వారికి పార్టీ కండువా కప్పి సాగరంగా ఆహ్వానించారు. ఆధ్వర్యంలో సజ్జాపురం 28వ వార్డు లో 50 మంది జనసేన పార్టీలోకి రామచంద్ర రావు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో తణుకు మండల జనసేన పార్టీ అధ్యక్షులు చిక్కాల వేణు, ఇరగవరం మండల పార్టీ అధ్యక్షులు ఆకేటి కాశి, తణుకు టౌన్ యూత్ ప్రెసిడెంట్ తులసీరామ్, తణుకు టౌన్ అధికార ప్రతినిధి పంతం నానాజీ, జనసేన నాయకులు జవ్వాది ప్రసాదు సుంకర ప్రసాదు కామవరపు రూప కొక్కిర మిట్టి సత్తిబాబు, విడివాడ అభిమానులు,జనసేన నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలి

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణీ స్త్రీలు డ్రైఫ్రూట్స్, జామ, యాపిల్, ఆకుకూరలు లాంటి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని వెంకట్రామన్నగూడెం పి. హెచ్.సి. వైద్యాధికారి శ్రీహర్ష్ అన్నారు. శనివారం చినతాడేపల్లి గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్ళి గర్భిణీలను పరీక్షించి వారు తీసుకునే ఆహారపదార్ధలు, జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీహర్ష్ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్ల ద్వారా అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్యుల సూచనలు, సలహాలు పాటిస్తూ ఐరన్, ఫోలిక్ ఆసిడ్ బిళ్ళలను తీసుకోవాలని సూచించారు. ప్రతీ రోజు వ్యాయామం చేయడంతోపాటు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడం ద్వారా సులువుగా ప్రసవం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామంలోని 183 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. సమీపంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు వైద్య పరీక్షలు చేసి వేసవి కాలంలో వారు తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి. హెచ్.ఇ.ఓ. టి.వి. సత్యనారాయణ, హెచ్.ఎస్. లక్ష్మణరావు, క్లస్టర్ ఎం.పి. హెచ్.ఎ. దివ్య, ఆదిలక్ష్మీ, అశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యర్రా నారాయణస్వామి మృతికి సంతాపం

విశాలాంధ్ర-తణుకు: పోలవరం ప్రాజెక్టు సాధన సమితి కన్వీనర్, మాజీ మంత్రి, జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు, రాజ్యసభ మాజీ సభ్యులు, యర్రా నారాయణస్వామి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. టిడిపి తణుకు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో శనివారం తణుకు పార్టీ కార్యాలయంలో సంతాపసభ నిర్వహించి ఆయన చిత్రపటానికి తణుకు పట్టణ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నర్సాపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు బసవరామకృష్ణ, తణుకు పట్టణ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఓమ్మి రాంబాబు, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ సురాసాహెబ్, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు తోట నాగేంద్ర, 7వ వార్డు ఇన్‌చార్జి వల్లూరు గంగయ్య, 21వ వార్డు నాయకులు చింతలపూడి నరసింహారావు, జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు తేతలి సాయి, 28వ వార్డు అధ్యక్షులు తడాల వెంకటేష్, టౌన్ కార్యదర్శి సప్ప వీర రాఘవులు, 4వవార్డు ఇన్‌చార్జి జక్కంశెట్టి వెంకటేష్, పట్టణ పార్టీ కోశాధికారి గమని రామచంద్రరావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలు ప్రశాంతం

విశాలాంధ్ర - చాగల్లు : చాగల్లు మండలంలో శనివారం మూడో రోజు ఇంగ్లీష్ పరీక్ష మూడు సెంటర్లో పదో తరగతి పరీక్షలకు 411 మంది విద్యార్థులకు గాను 398 మంది విద్యార్థులు హాజరైనట్లు 13 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి వి. ఖాదర్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఏడు హైస్కూల్లో మూడు హైస్కూలు బ్రాహ్మణగూడెం కలవలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిడదవోలు పట్నంలో ఐదు సెంటర్లో చిక్కాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిడదవోలు మండలం తాడిమళ్ల మరియు కోరుమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

విదేశీ ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 18 నుండి 45 సంవత్సరాలు లోపు గల మహిళలకు హౌస్ కీపింగ్, కుకింగ్, కేర్ టేకర్ శిక్షణ తో పాటు గల్ఫ్ దేశాలలో ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమానికి అభ్యర్థుల నుండి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ దరఖాస్తులు కోరుతోందని జిల్లా నైపుణ్యాధికారి ఎం. కొండలరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో కొద్ది మంది మహిళలు ఉపాధి కొరకు నకిలీ ఏజెంట్ల మోసాల వలలో చిక్కుకుని సరైన అర్హతలు పత్రాలు లేకుండా విదేశాలకు వెళ్లి అక్కడి చట్టాలు తెలియక మోసపోయి ఇబ్బందులు పడుతున్న విషయం గమనించిన రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమం లో భాగం గా రాష్ట్రం లో మూడు చోట్ల అనగా తూర్పు, పశ్చిమ గోదావరి, కడప జిల్లాలలో హౌస్ కీపింగ్, కుకింగ్ మరియు కేర్ టెకర్ అంశాలపై శిక్షణ ప్రారంభించనున్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా సంబంధిత విభాగాలలో తగిన శిక్షణ పొందడం వలన ఎటువంటి శిక్షణ లేని వారి కంటే మరింత అధిక ఆదాయం గల మెరుగైన ఉపాధి అవకాశాలు తో పాటు ఉద్యోగ భద్రత కలిగి ఉంటారు. మరిన్ని వివరాలకు 9581810049, 9948995678 సంప్రదించవచ్చు.

పేదలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వం లక్ష్యం

విశాలాంధ్ర - బిక్కవోలు : పేదలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పందలపాక సొసైటీ అధ్యక్షుడు సత్తి హరి ప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పందలపాక గ్రామంలో జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాలంటీర్లు, గృహ సారధులు కలిసి ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ మరోపక్క ప్రభుత్వం నుంచి ఇంకా ఏమైనా సంక్షేమ పథకాల కావాలా అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి అనుమతితో వారి ఇంటికి, సెల్ ఫోన్ లకు జగనన్న మా నమ్మకం స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలు కూడా ఆదర్శంగా తీసుకుంటున్నాయని అన్నారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు నేరుగా వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గండి వాసు వాసు, కొంకుదురు పిహెచ్ కమిటీ సభ్యులు యాసలపు శ్రీనివాస్, వైఎస్సార్ సిపి నాయకులు రెడ్డి సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలం వ్యాప్తంగా జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమంలో నిర్వహించారు.

అనారోగ్య బాధితుడికి రూ.40 వేల ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - రాజోలు : మండలంలోని కడలి గ్రామంలోని కమ్మల పాలెంలో కేతా సాయి దిలీప్ ఇటీవల కిడ్నీకి సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ సందర్భంగా అతనికి గల్ఫ్ శెట్టి బలిజ యువ శక్తీ సేవా సంస్థ సభ్యులు నలభై వేల రూపాయల ఆర్థిక సహాయ్న సమకూర్చారు. ఈ మొత్తం నగదును శనివారం రాజోలు ఎంపీపీ కేతా శ్రీనివాస్ చేతులమీదుగా బాధితుడికి అందజేసారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర యువజన కార్యదర్శి పాటి శివకుమార్, గల్ఫ్ శెట్టి బలిజ యువ శక్తీ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

జగనే మా దరిద్రం అంటున్న ప్రజలు

విశాలాంధ్ర - కాకినాడ : జనం కోసం పవన్-పవన్ కోసం మనం అనే కార్యక్రమంలో భాగంగా కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలో గోపినగర్ కోలనీ, ఖాదీ బందారు ప్రాంతం, గోవింద నిలయం, ప్రాంతాల్లో స్థానిక జనసేన నాయకులతో కలిసి వారి ఆధ్వర్యంలో పాదయాత్ర చేసుకుంటూ ప్రజా సమస్యలను జనసేన పార్టీ పిఎసి సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ తెలుసుకున్నారు. పాదయాత్రలో అనేక సమస్యలు తెలుస్తున్నాయని, కొందరు చెప్పడానికి భయపడుతున్నారని, స్థానిక వైసీపీ నాయకులు వాలంటీర్స్‌ని వెంటపెట్టుకుని గడప గడపకి తిరుగుతూ ఏ సమస్యలు ఎమ్మెల్యేకి చెప్పవద్దని భయపెడుతున్నారని పేర్కొన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చాక స్వేచ్ఛగా బతకలేక పోతున్నామని, రాష్ట్రంలో ఇళ్ల పట్టాలు అనేది ఒక పెద్ద మోసం. ఇళ్ల స్థలాలు ఫిల్లింగ్ పేరుతో ప్రభుత్వ సొమ్ముతో తెచ్చే గ్రావెల్‌ను తమ సొంత నాన్-లేఔట్‌లకి పంపించుకుంటూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని తెలిపారు. రాబోయే కాలంలో పవన్ కళ్యాణ్ ప్రభుత్వం రాబోతోంది అని మీ అందరి జీవితాలకి మంచి భరోసా కల్పిస్తారని తెలిపారు.

కాట్రేనికోనలో కన్వర్షన్ లేకుండా పంటచేలు కప్పివేత

విశాలాంధ్ర- కాట్రేనికోన : కాట్రేనికోన పంచాయతీ పరిధిలోని రామస్వామి తోట సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డు పక్కన సుమారు 14 కుంచాల వరిచేనును వ్యాపార అవసరాల నిమిత్తం కప్పివేస్తున్నారు. దీనిలో కొంతభాగం గతంలో కప్పివేసారు. మిగతా భాగం కప్పివేత పనులు గత నాలుగు రోజులుగా రాత్రివేళల్లో రహస్యంగా సాగిపోతున్నాయి. ప్రభుత్వ ఖజానాకు చేరవలసిన ఆదాయం పక్కదారి పడుతుందన్న ఆరోపణలు వినపడుతున్నాయి. అయినా రెవెన్యూ అధికారులు కిమ్మనడం లేదు. ఈ మధ్యకాలంలో మండల కేంద్రమైన కాట్రేనికోనలో ఇష్టారాజ్యంగా కొబ్బరి చెట్లు నరికివేసి, పంట చేలను పూడ్చివేస్తూ ఏ అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా లేఔట్లు సిద్ధం చేస్తున్నారు. ఈవిషయంలో రెవెన్యూ అధికారులు చర్యల కొరకు స్థానికులు ఎదురుచూస్తున్నారు.



సీనియర్ జర్నలిస్ట్ రవణం మృతికి ప్రెస్ క్లబ్ సంతాపం

విశాలాంధ్ర - అమలాపురం : సీనియర్ జర్నలిస్ట్ రవణం వెంకటేశ్వరరావు మృతికి పలువురు పాత్రికేయులు సంతాపం తెలిపారు. అమలాపురం ప్రెస్ క్లబ్‌లో జరిగిన సంతాపసభలో సీనియర్ పాత్రికేయులు కెఎన్‌వి శ్రీరామారావు(బాబాయి), టివి గోవిందరావు, ముక్కామల చక్రధరరావు, సుంకర ప్రసాద్, రంబాల సత్య నారాయణ, ఎంఎన్‌వి ప్రసాద్, ఆకుల రవి తేజ, అరిగేల శ్రీను, బీమాల మహేష్, బషీర్, కె సుబ్బారావు, ఎస్ హరి బాబు, రమేష్, శ్రీను, కదలి సాయి, ఎం రవి కుమార్, ఎం విజయ కుమార్, పోలిశెట్టి నాయుడు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్ట్‌గా వివిధ హోదాలో పనిచేసిన రవణం వెంకటేశ్వరరావు చేసిన సేవల్ని కొనియాడారు.

టెర్రస్ గార్డెన్‌పై శ్రద్ధ పెట్టాలి

విశాలాంధ్ర-విజయవాడ టెర్రస్ గార్డెన్‌ల ద్వారా పండ్లు ఆకుకూరలను స్వయంగా పండించి ఉపయోగించుకోవడం ద్వారా పూర్తి పౌష్టికాహారాన్ని తీసుకోగలుగుతారని మిద్దె తోటల పెంపకంపట్ల ప్రజలు మరింత ఆసక్తి చూపాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్ కార్యదర్శి సుంకర నాగభూషణం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో శనివారం కలెక్టర్‌ను కలిసి తుమ్మేటి రఘోత్తమరెడ్డి రచించిన మిద్దె తోట పెంపకం పుస్తకాన్ని బహుకరించారు. టెర్రస్ గార్డెన్ నిర్వహించేవారికి ప్రభుత్వ ప్రోత్సహకాలను అందిస్తామని, వర్మి కంపోస్టు, పోస్టు హార్వేస్ట్ టెక్నాలజిని, ట్రైకోడెర్మో వంటి హాని తలపెట్టని ఫంగస్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. నిర్వాహకులు విత్తనాలను శుద్ధిచేసి నాటేలా విత్తన శుద్ధిపై అవగాహన కల్పించి టెర్రస్ గార్డెన్ ద్వారా పండించిన కూరగాయలు, ఆకుకూరలను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విద్య, వైద్య రంగాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర - నిడదవోలు : రాష్ట్రంలో అన్ని రంగాలతో పాటు విద్య వైద్య రంగాల అభివృద్ధికి సీఎం జగన్ అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. నిడదవోలు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఓఎన్జీసి ఆర్థిక సహకారంతో నూతనంగా ఏర్పాటుచేసిన డిజిటల్ ఎక్సరే మిషన్‌ను ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ వైద్యరంగానికి సీఎం జగన్ పెద్దపీట వేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో వైద్యులను నియమించక పోవడంతో రోగులు తీవ్రఇబ్బందులకు గురయ్యారని ప్రస్తుతం ప్రభుత్వాసుపత్రిలో 9 మంది ప్రత్యేక వైద్యనిపుణులను ఏర్పాటు చేశామన్నారు. రోగుల సౌకర్యార్థం ఏసీ లు ఏర్పాటు చేశామన్నారు. అత్యవసర కేసులతో పాటు గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు వృద్ధులకు 24/7 ప్రత్యేక వైద్యసేవలు అందుతున్నాయన్నారు. పల్లెల్లో మెరుగైన వైద్యం ఇంటింటికీ అందించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానం దేశానికే ఆదర్శమని,గ్రామీణుల చెంతకే వైద్యసేవలు అందుబాటులోకి రావడం పట్ల ఎందరో హర్షం వ్యక్తపరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్‌ఎస్ సనత్‌కుమారి,మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ ఛైర్మన్లు గంగుల వెంకటలక్ష్మి, యలగాడ బాలరాజు, ఆసుపత్రి సూపరింటెండెంట్ ఏవీఆర్‌ఎస్ తాతారావు, కౌన్సిలర్లు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

మలికిపురం ఎస్ఐగా సురేంద్ర

విశాలాంధ్ర - రాజోలు : రాజోలు సర్కిల్ పరిధిలోని మలికిపురం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా జి.సురేంద్ర శనివారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ ఎస్సైగా బాధ్యతలు నిర్వహించిన హరికోట శాస్త్రి బదిలీపై పి. గన్నవరం వెళ్లారు. ఆయన స్థానంలో రావులపాలెం ఎస్సైగా పనిచేస్తున్న జి సురేంద్ర మలికిపురం ఎస్ఐగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు స్టేషన్ సిబ్బంది ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

10 నుంచి చెస్ శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: మొగల్రాజపురంలోని గ్లోబల్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 10 నుంచి వేసవి శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు గ్లోబల్ చెస్ అకాడమీ ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.ఖాసీం తెలిపారు. ఈ నెల 10 నుంచి జూన్ 10 వరకు ఈ క్యాంప్‌ను నిర్వహించనున్నట్లు చెప్పారు. 5 నుంచి 15 సంవత్సరాల బాలబాలికలు ఈ క్యాంపులో పాల్గొనేందుకు అర్హులన్నారు. 10వ తేది సాయంత్రం 4 గంటలకు క్యాంపు ప్రారంభమవుతున్నారు. మరిన్ని వివరాల కోసం 9849514138 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

చేకూరిన సదుపాయం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: పదోతరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అధికారులు డెస్కులు ఏర్పాటు చేశారు. మండల కేంద్రమైన విస్సన్నపేటలో ఐదు కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేయగా, వీటిలో సెయింట్ థెరిస్సా పాఠశాల కేంద్రంలోని రెండు గదుల్లో విద్యార్థులు అసౌకర్యాన్ని ఎదుర్కొన్నారు. 1,3 నెంబరు గదుల్లో కేవలం కుర్చీలు ఏర్పాటు చేసిన అధికారులు డెస్కులు ఏర్పాటు చేయని విషయమై చంద్రుపట్ల గ్రామానికి చెందిన భూక్యా రామ్మూర్తి నాయక్ అనే వ్యక్తి అధికారులకు ఫిర్యాదు చేసి 'విశాలాంధ్ర' దృష్టికి తెచ్చారు. ఈ విషయమై శుక్రవారం కథనం చూసిన అధికారులు శనివారం జరిగిన పరీక్షకు సంబంధిత గదుల్లో డెస్కులు ఏర్పాటు చేశారు.

ఉత్సాహంగా 'రన్ ఫర్ జీసెస్'

విశాలాంధ్ర-విజయవాడ : మృత్యుంజయుడైన యేసుక్రీస్తు సందేశం ప్రేమ, శాంతి సందేశం కావాలని విజయవాడ కతో లికపీఠం అర్సియం బిషప్ తెలగతోటి రాజారావు, కృష్ణా-గోదావరి డయా సిస్ సియస్ఐ బిషప్ టి. జార్జి కొర్నె లియస్ ఉద్ఘాటించారు. ఏపి ఫెడరేషన్ ఆఫ్ తెలుగు చర్చిస్, విజయవాడ అన్ని క్రైస్తవ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఉత్సాహంగా 'రన్' ఫర్ జీసెస్' భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈస్టర్ (పాస్కా) పర్వదినం సందర్భంగా బెంజిసర్కిల్ సమీపంలోని నిర్మలా కాన్వెంటు ప్రక్కన, సెయింట్ పాల్స్ కథెడ్రల్ చర్చి) ప్రాంగణంలో శనివారం ఉదయం 6.30 గంటలకు ఆర్సీయం బిషప్ జోసఫ్ రాజారావు, మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, బిషప్ బి. ఎబినైజర్, రెవ. ఆలూరి విశ్వప్రసాద్ తదితరులు కాగడాలు వెలిగించి, 'రన్ ఫర్ జీసెస్' జెండా ఊపి ఆనందోత్సాహాల మధ్య రన్ ఫర్ జీసెస్ (యేసు కోసం పరుగు) ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 'రన్ ఫర్ జీసెస్' కార్యనిర్వాహకులు మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, పాస్టర్ బెల్లంకొండ శివాజీరాజు, పాస్టర్ ఆలూరి విశ్వప్రసాద్, పాస్టర్ ఎస్. జయకుమార్ బాబు, పాస్టర్ శీలం ప్రవీణ్, పాస్టర్ ఇందుపల్లి కరుణానిధి, మాజీ డిప్యూటీ మేయర్ సిరిపురపు గ్రిటన్, ఆర్సీయం ప్రతినిధి అశోక్ కుమార్ తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌కు వితరణ

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: మండలంలోని జయంతి పురం గ్రామానికి చెందిన టీడీపీ కుటుంబ సభ్యులు జగ్గయ్యపేట పట్టణంలో 277 రోజుల నుంచి నిర్విరామంగా పేద ప్రజలకు ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్‌కు రూ.17వేల నగదును టీడీపీ జాతీయ కోశాధికారి, నియోజకవర్గ ఇంచార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)కు అందజేశారు. ముల్లంగి రామకృష్ణారెడ్డి, కొటారు సత్యనారాయణ ప్రసాద్, మేకా వెంకటేశ్వర్లు, కట్ట వెంకట నరసింహారావు, యానాల గోపీచంద్, మైనేని.రాధాకృష్ణ గ్రామ నాయకులు భూక్యవాచ్యా, ఇస్లావత్ అర్జున, భూక్య దుర్గ, ఇస్లావత్ శ్రీను, మలావత్ వెంకటేశ్వర్లు(సేటియ), బాణావత్ శ్రీను, వాడ కొప్పుల కొండ, లాహెూరీ చైతన్య, లాహెూరి నాగరాజు, లాహెూరి ఆదినారాయణ, బాణావత్ గొబ్రియ, బాణావతి నరసింహ, భూక్య నాగరాజు, ఇస్లావత్ కృష్ణ, లాహెూర్ కొండ, బాణావత్ నాగు, బాణావతి సైదా, కేలి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తాటిగుమ్మిలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-వీరులపాడు: తాటిగుమ్మి గ్రామంలో కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 17వ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం వెంకటేశ్వర స్వామి కల్యాణం, మధ్యాహ్నం అన్నదానం చేయనున్నట్టు ఆలయ ధర్మకర్త కొండపు రెడ్డి వెంకట్రామిరెడ్డి తెలిపారు. గరుడ వాహన సేవ, గ్రామోత్సవం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నేడు చంద్ర రాజేశ్వరరావు వర్ధంతి

విశాలాంధ్ర-విజయవాడ: భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకులు, భూ పోరాట యోధులు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 29వ వర్ధంతి ఆదివారం నిర్వహించనున్నట్టు సీపీఐ నగర కార్యదర్శి జీ కోటేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30 గంటలకు పోలీస్ కంట్రోల్ రూమ్ ఎదురుగా ఉన్న రాజేశ్వరరావు విగ్రహం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఆయన పేరొన్నారు.

మత్స్యకారులకు భరోసా ఇస్తోన్న ప్రభుత్వం

విశాలాంధ్ర-తిరువూరు: మత్స్యకారులకు జీవనోపాధి కల్పనలో భాగంగా అన్ని చెరువుల్లో చేప పిల్లలను వదిలే కార్యక్రమం చేపట్టినట్లు తిరువూరు ఎమ్మెల్యే కే రక్షణ నిధి అన్నారు. మండలంలోని రోలుపడి ఊర చెరువులో మైనర్ ఇరిగేషన్ శాఖ, మత్స్య శాఖ సంయుక్తంగా చేపట్టిన చేప పిల్లల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా చేప పిల్లలను చెరువులో వదిలిన ఎమ్మెల్యే మాట్లాడారు. రూ. 2 లక్షల విలువైన చేప పిల్లలను ప్రభుత్వం ఉచితంగా అందజేసినందున వాటి ద్వారా మత్స్యకారులు లబ్ధి పొందాలని ఎమ్మెల్యే సూచించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు డైరెక్టర్ బండి సుజాత, జడ్పీటిసి సభ్యుడు రామచంద్ర రెడ్డి, ముష్టికుంట్ల, లక్ష్మీపురం పిఎసిఎస్ చైర్ పర్సన్ లు బండి రవికుమార్, తాళ్లూరు నవీన్ కుమార్, రోలుపడి సర్పంచి ముండ్లపాటి కాంతమ్మ, వెంకటరత్నం పాల్గొన్నారు.